

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**Voice of the leader**

జీ.వో.నెం.1పై ప్రస్తుతం జోక్యం చేసుకోలేమని సుప్రీం కోర్టు చెప్పడం వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు. జీ.వో. 1ను వెనక్కి తీసుకోవాలి.



FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# భరోసా

## లోకేష్ 'యువగళం'తో కొంగొత్త ఆశలు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 27వ తేదీ నుంచి తలపెట్టిన యువగళం పాదయాత్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. పాదయాత్ర అనుమతిపై నిర్ణయం వెలువరించేందుకు ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది.

తెలుగురాష్ట్రాలలో ఇప్పటివరకూ ఎవరూ చేయనివిధంగా విభిన్న రీతిలో పాదయాత్ర నిర్వహించేందుకు లోకేష్ సన్నద్ధం అయ్యారు. ప్రస్తుత పరిస్థితుల్లో నాలుగువందల రోజుల పాటు ఏకధాటిగా పాదయాత్ర నిర్వహించటం ఒకవిధంగా సాహసమే. అయితే లోకేష్ కు మొదటి నుంచి క్లిష్టతరమైన

> “ రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడల్లా టిడిపి గురుతర బాధ్యత నిర్వర్తిస్తోంది. మొన్న ఎన్టీఆర్, నిన్న చంద్రబాబు పాదయాత్రలతో ప్రజాచైతన్యాన్ని రగిల్చి రాష్ట్ర భవిష్యత్‌ను కాపాడారు. నేడు లోకేష్ క్లిష్ట బాధ్యతను స్వీకరించి యువగళం పేరుతో ఆ దిశగా సన్నద్ధమయ్యారు.

లక్ష్యాలను ఎంచుకొని దానిని ఒక సవాల్‌గా స్వీకరించటం అలవాటు. మూడు దశాబ్దాలుగా పార్టీ పతాకమే ఎరుగని మంగళగిరి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలన్న లోకేష్ నిర్ణయం అప్పట్లో అందర్నీ విస్మయ పరచింది. లోకేష్ కోరుకుంటే పార్టీ సునాయాసంగా గెలుపొందే సురక్షిత స్థానం నుంచి పోటీ చేసేందుకు ఏవిధమైన ఆక్షేపణ వుండదు. కానీ లోకేష్ అందుకు ఇష్టపడలేదు. మంగళగిరిని ఎంచుకోవటం ద్వారా లోకేష్ ప్రత్యర్థి పార్టీలకు బలమైన సంకేతం పంపించారు. తాత ఎన్టీఆర్‌లోని పట్టుదల, తండ్రి చంద్రబాబు లోని వ్యూహ చతురత కలగలిపిన లక్షణాలు లోకేష్ లో ద్యోతకమవుతున్నాయి. ఎన్నికలలో సాంకేతికంగా ఓడినప్పటికీ, కసితో పట్టుదలతో పనిచేసి ప్రజాహృదయ విజేతగా నిలిచారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకే కాదు, సామాన్య ప్రజానీకానికి సైతం ఒక భరోసా కల్పించటంలో లోకేష్ సఫలీకృతుల్యారు. ఏమాత్రం భేషజాలు లేకుండా, చిన్నా, పెద్దా అందర్నీ పేరుపేరునా వరుసలుపెట్టి ప్రజలతో మమేకం అవుతున్న తీరు అందర్నీ మంత్రముగ్ధుల్ని చేస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరినీ స్వయంగా కలుసుకునేందుకు యువగళం పేరుతో లోకేష్ పాదయాత్ర తలపెట్టడం సరైన సమయంలో తీసుకున్న సరైన నిర్ణయం అని చెప్పవచ్చు. లోకేష్ పాదయాత్రతో టిడిపి అధికార సోపానానికి మార్గం సుగమమైనట్టే.

LISTEN WATCH

**అభిప్రాయం**

ఉద్యోగ సంఘాల నేతలు గవర్నర్‌ను కలవడం సమంజసమేనా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 96% | 2% | 2% |

రేపటి ప్రశ్న : జగన్ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడ్డుల రాక ఆగిపోయిందని భావిస్తున్నారా?

## టిడిపియే అసలైన లౌకిక పార్టీ: షరీఫ్

తెలుగుదేశం పార్టీకి ముస్లిం లకు విడదీయరాని అనుబంధం వున్నదని శాసనమండలి మాజీ చైర్మన్ అహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. తెలుగుదేశం ఎప్పటికీ లౌకిక పార్టీయే నని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేవరకు ముస్లిం లను అన్ని రాజకీయపార్టీలు ఓట్ల కోసమే వినియోగించుకున్నాయని తెలిపారు. ముస్లింల కోసం మొదటిసారిగా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ముస్లిం లకోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసిన చంద్రబాబు కు అండగా నిలవాల్సిన అవసరముందని షరీఫ్ పిలుపునిచ్చారు.

**చైతన్య దీపిక**



దొంటప్పర్రీ సార్, మీకు ఆహ్వానం వచ్చిందని,పెట్టుబడుల ప్రవాహం అని మీడియాలో అదరగొట్టేద్దాం!

## సుప్రీం కోర్టులో జగన్ సర్కార్‌కు షాక్

ఏపీలో రహదారులపై రోడ్ షోలు,సభలు, సమావేశాల నియంత్రణ కోసం జారీ చేసిన జీవో నెంబర్ వన్‌పై ప్రస్తుత పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అంతేగాకుండా దీనిపై విచారణ ముగిస్తున్నట్టు కూడా కోర్టు పేర్కొన్నది. ఈ జీవోను నిలిపివేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం విచారణ చేపట్టింది. ఏపీ హైకోర్టు సీజే ధర్మాసనం దీనిపై విచారణ చేపడుతుందని సుప్రీంకోర్టు తెలిపింది. వాద, ప్రతివాదులిద్దరూ డివిజన్ బెంచ్ ముందు అన్ని అంశాలు ప్రస్తావించుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది. ఈనెల 23న జీవో నెంబర్ వన్‌పై విచారణ చేపట్టాలని హైకోర్టుకు సూచించింది.

ఉత్తరాంధ్ర పేజీ 2



వైసిపి ప్రభుత్వం మత్స్యకారులకు చేసిందేమీ లేదు

రాష్ట్రీయం పేజీ 7



అయ్యన్న ఇంటికి మరోసారి సిఐడి

ప్రజావాణి పేజీ 9



సిఎం వెంటనే రాజీనామా చేయాలి: అశోక్‌బాబు

ప్రపంచం పేజీ 13



మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఉక్కు కార్మికులంతా కలిసి ఉద్యమం చేస్తున్నా సీఎం జగన్‌లో చలనం లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటుపరం అయితే అక్కడ భూమి లాక్కోవచ్చని జగన్ భావిస్తున్నారు.

– బగ్గు రమణమూర్తి, మాజీ ఎమ్మెల్యే



ఇది సత్యం

హామీ

## గిరిజన యువతకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

తమ పార్టీ, తాను గిరిజన యువతకు, ప్రజానీకానికి అండగా ఉంటామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి భరోసా ఇచ్చారు. సాలూరులోని సంధ్యారాణి ఇంటి వద్ద పాచిపెంట మండలంలోని పలుగ్రామాలకు చెందిన 100 మంది గిరిజన యువకులు టిడిపిలో చేరారు. తల్లి వంటి పార్టీని కాదని వైసిపిలోకి వెళ్లినందుకు చాలాబాధగా వారు ఈ సందర్భంగా తెలిపారు.

పిలుపు

## వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పక తప్పదు: కలమట

వైసీపీ ప్రభుత్వానికి ప్రజా గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి హెచ్చరించారు. శ్యామలాపురం ఆర్ ఆర్ కాలనీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. కలమట వెంకటరమణ నేతృత్వంలోని టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. నిత్యావసరాల పెరుగుదలతో పాటు పన్నులు, చార్జీల గురించి వివరించారు.

డిమాండ్

## తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలి

శ్రీకాకుళం జిల్లా ఉద్దనం నీటి సారపర ప్రాజెక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని బారువ ఉద్దనం పంపు హౌస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఇరవై నాలుగు నెలల నుంచి వేతనాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బారువ, సోంపేట, పలాసపురం, జంకిబద్ర, పాలవలస గ్రామాల వర్కర్లు కే. క్రిష్ణరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వైసిపి పాలనలో రాజారెడ్డి రాజ్యాంగం

- దళితులను మోసగిస్తున్న వైసిపి ప్రభుత్వం
- మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్

ఎస్సీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి నేడు దళిత వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దారుణంగా మోసగిస్తున్నారని, రాష్ట్రంలోని దళితులంతా ఒక్కటై దళితద్రోహి జగన్‌ని ఇంటికి సాగనంపాలని మాజీ మంత్రి కిడారి శ్రవణ్‌కుమార్ పిలుపునిచ్చారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో దళితుల అభివృద్ధికోసం చంద్రబాబు అమలుచేసిన 29పథకాలను రద్దుచేయడం, ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించటం దారుణమని తెలిపారు. జగన్ పాలనలో భారత రాజ్యాంగం అమలుకావటం లేదని, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. అందువల్లే రాష్ట్రంలో దళిత జడ్జిలకు, వైద్యులు, మహిళలు, ఉద్యోగులు, చివరకు దళితుల భూములకు కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. దళితుల రక్షణ కోసం రూపొందించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జగన్ రాజకీయ కక్షసాధింపు కోసం ఉపయోగిస్తూ ఎస్సీల పైనే ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రయోగిస్తూ చట్టాన్ని దుర్వి నియోగం చేస్తోందని ఆరోపించారు. దళిత ద్రోహి జగన్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

# రైలు హోల్టింగ్ సమస్యపై ఎంపీని కలిసిన పలు గ్రామాల ప్రజలు

నందిగాం మండలం, రౌతుపురంలో ఉన్న రైల్వే హోల్టింగ్ సమస్య కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. రౌతు పురం రైల్వే హాల్ట్ లేకపోవడంతో సమస్యలు పేరుకు పోయాయని గ్రామస్తులు తెలిపారు. రెండు పాసింజర్ రైలు మాత్రమే అవుతున్నాయని, గతంలో 8 రైళ్లు ఆగేవని అన్నారు. కోవిడ్ నుంచి అవి ఆగడం లేదని అన్ని రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవా లని సైలాడ, రౌతుపురం, దేవాడ, దొడ్డరామచంద్రాపురం గ్రామస్థులు కోరారు.

హామీ

## రైల్వేమంత్రి దృష్టికి సమస్య

తక్షణమే ఈ సమస్యను కేంద్రం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. అలాగే వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



# వైసిపి ప్రభుత్వం మత్స్యకారులకు చేసిందేమీ లేదు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు ఆదేశాల మేరకు మేరుగు బాపునాయుడు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గురువారం కొండపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్ళినప్పుడు మత్స్యకారులకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా అన్యాయం జరిగిందని తెప్పలు, బోట్లుగాని, వలల గాని, జిపిఎస్ పరికరాలు గాని, ఇంజన్లు గాని ఇవేవీ సబ్సిడీలో ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కరెంటు చార్జీలు, నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలు భారీగా పెరిగాయని, రోజు గడవడమే కష్టంగా ఉందని, మత్స్యకారులకు ఏవిధమైన లబ్ది జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



LISTEN

అనకాపల్లి యలమంచిలిలో కనకమహాలక్ష్మి అమ్మవారి జాతరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తారు. జాతర ఏర్పాటు చేసిన రాజీవ్ క్రీడామైదానం అంతా ప్రజలతో కిక్కిరిసి పోయింది.

> వైసిపి ప్రభుత్వం అన్యాయంగా కేసులు పెట్టి అమాయకులను జైలుకు పంపుతోంది. వైసిపి నాయకులు చెప్పిన వారిపై కేసులు పెట్టడం పోలీసులకు పరిపాటి మారింది.
> -చింతమనేని ప్రభాకర్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే



# ప్రజల కష్టాలు తీరాలంటే చంద్రబాబునాయుడు మళ్లీ కావాలి

-కన్నాపురంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి
-మద్దిపాటి వెంకటరాజు

ద్వారాకతిరుమల మండలం పి.కన్నాపురం గ్రామ పంచాయతీలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం గోపాలపురం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రజలవద్దకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అధిక ధరలు, పెరిగిన విద్యుత్ చార్జీలు, రాష్ట్రంలో గాడి తప్పిన అభివృద్ధి లాంటి అంశాలపై ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కష్టాలు తీరాలంటే నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు.



LISTEN

ద్వారాకతిరుమల మండలం పి.కన్నాపురం గ్రామ పంచాయతీలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వైసిపిని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధం:ఆరిమిల్లి

వైసీపీ పాలనలో నిత్యావసర ధరలు, కరెంటు చార్జీలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తిరుపతి పురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిం చారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో తాగునీటి ఇబ్బంది ఉందని, ఏడాది నుంచి వాటర్‌లైన్ పనిచేయడం లేదని అధికారులకు చెప్పినా ఫలితం లేదని మహిళలు తెలిపారు. అనంతరం ఆరిమిల్లి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలందరూ బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధమై ఉన్నారన్నారు.

**మొండితనం**

### సైకో పోవాలి సైకిల్ రావాలి

మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ నివాసం వద్ద చీకటి సైకో జీవో నెంబర్-1 కాపీలు దహనం చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవిలంబిస్తున్న విధాన పరమైన నిర్ణయాలపై కోర్టులు తిట్టినా మార్పు లేదన్నారు.

**అరాచకాలు**

### రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలనకు అంతం తప్పదు

రాష్ట్రంలో వైసీపీ రాక్షసపాలనకు అంతం తప్పదని ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి అన్నారు. రూరల్ మండలం తూరంగిలోని బుల్లబ్బాయిరెడ్డి కాలనీలో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి, ఇంటింటికీ మీ అనంతలక్ష్మి కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ పాలనపై వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు కోటిపల్లి శ్రీను, మిరపల సూర్యప్రకాష్, అప్పారావు, సింహాద్రి, పెద్దరాజు, శ్రీనివాస్, గణేష్, రాజు పాల్గొన్నారు.



LISTEN

తిరుపతిపురంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆరిమిల్లితో పాటు బొబ్బా వెంకట నారాయణ, గంటా వీర వెంకటరావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**గెలుపు ధీమా**

### జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నుంచే పోటీ చేస్తారు

స్థానిక రావులమ్మ నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో జగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం మాట్లాడుతూ, పగటి కలలు కనకండి మా నాయకుడు జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నుండి పోటీ చేస్తారు. ఆయన జగ్గంపేట నుండి మూడుసార్లు గెలిచి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మళ్లీ ఎన్నికల్లో గెలవ డానికి సిద్ధంగా ఉన్నారు. ఆయనను చూసి ఓర్వలేని కొందరు ఇటువంటి పుకార్లు సృష్టిస్తునారు.

**నిజం చెబుదాం**

### కొత్తపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ రాష్టానికి

గణపవరం మండలం కొత్తపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అంటూ నినాదాలు చేశారు. ప్రజల సొమ్ముతో జీతాలిస్తూ వాలంటీర్లను వైసిపి కార్యక్రమాలకు వాడుకోవడం దారుణమన్నారు.

**అస్తవ్యస్తం**

### ప్రజా సమస్యలను గాలికొదిలేసిన వైసిపి ప్రభుత్వం

ప్రజా సమస్యలను గాలికొదిలి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికు లపై వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆశ్రియ్య విమర్శించారు. పెన్నాడ, విస్సాకోడేరు, శృంగవృక్షం, పాలకోడేరు, గొల్లలకోడేరు గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటి ప్రతులను భోగిమంటల్లో దహనం చేసి నిరసన తెలియజేశారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

నిత్యావసరాల ధరలు అమాంతం పెరిగిపోతున్నా.. పన్నులు.. చార్జీలు రెట్టింపు అవుతున్నా.. సామాన్యుడు చితికిపోతున్నా.. పట్టించుకోని ప్రభుత్వం ఇది.

- జలీల్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే



# యువగళం పాదయాత్రను అంతా కలిసి విజయవంతం చేద్దాం

పిలుపు

నాడు జగన్ ముద్దులు పెడుతూ, పాదయాత్ర చేస్తూ, అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి, నేడు వాటన్నింటినీ తుంగలో తొక్కారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర లోగోను శుక్రవారం ఆయన టీఎన్ఎస్ఎఫ్ నేతలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం లోగో చేపట్టి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ టీడీపి నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా యువత చాలామంది పెద్ద ఎత్తున యువగళం పాదయాత్రలో పాల్గొనాలని, ఆయన అడుగులో అడుగు కలపాలన్నారు. జనవరి 27న జరిగే ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కానున్నారని చెప్పారు. యువతకు 2 లక్షల 33 వేల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ఒక్క ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ప్రతి వర్గానికి అన్యాయం చేశాడని, అందుకే అన్ని వర్గాల గొంతు వినిపించేందుకు లోకేశ్ పాదయాత్ర చేస్తున్నారని దేవినేని ఉమా చెప్పారు.

గెలుపు

## పాదయాత్రకు మద్దతునివ్వండి

నాడు చంద్రబాబు చేసిన పాదయాత్రలో ఉమ్మడి కృష్ణాజిల్లావాసులు ఎలా భాగస్వాములయ్యారో నేడు లోకేశ్ పాద యాత్రకు కూడా అంతే మద్దతు తెలపాలని ఉమా కోరారు. ప్రభుత్వంపై వ్యతిరేకతను తెలియజేయాలన్నారు.



LISTEN

యువనేత నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర పోస్టర్‌ను విజయవాడలోని తన కార్యాలయంలో ఆవిష్కరిస్తున్న ఎంపీ కేశినేని నాని, టిడిపి నాయకులు, కార్యకర్తలు



LISTEN

లోకేష్ వరి నాటు బొమ్మ ప్రారంభోత్సవానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ ఆహ్వాన పత్రం అంజేస్తున్న అమరావతి జేఏసీ నేత పులిచిన్న.

ఫైర్

## అరాచకాలు, అల్లర్లతో రాష్ట్రంలో వైసిపి దమనకాండ

రాష్ట్రంలో వైసిపి దమనకాండ కొనసాగుతోందని, ఎక్కడచూసినా అరాచకం, అన్యాయం, అల్లర్లు, గొడవలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె నందిగామ నియోజకవర్గంలోని కంచికచర్ల టౌన్‌లో ఉన్న అంబేద్కర్ కాలనీలో పర్యటించారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి' అంటూ నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టి గొల్లపూడిలో టిడిపి కార్యాలయాన్ని తొలగించారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అభివృద్ధి అటకెక్కిందని, సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టేశారని మండిపడ్డారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించిందన్నారు. ధాన్యం కొనే నాథుడు లేడని, పంటకు గిట్టుబాటు ధరలు కరువై రైతుల బాధను పట్టించుకునే నాథుడు కరువయ్యాడని చెప్పారు. కరెంట్ బిల్లు షాక్ కొడుతుందని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పైపైకి చేరుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు ఒక్క ఛాన్స్ మాయలో పడి చేసిన తప్పిదాన్ని గుర్తించి ఇప్పుడు బాధపడుతున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు.

సంక్షిప్తం

రిమైండర్

## యువగళం త్వరగా అనుమతి ఇవ్వండి: డిజిపికి వర్ల లేఖ

నారా లోకేష్ యువగళం పాదయాత్ర తేది సమీపిస్తున్నప్పటికీ అనుమతులకు సంబంధించి నేటి వరకు ఎటువంటి స్పందన రాలేదంటూ టీడీపి నేత వర్ల రామయ్య రాష్ట్ర డీజీపీకి తిరిగి లేఖ రాశారు. జనవరి 27న మొదలు కానున్న పాదయాత్రకు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. అనుమతులు ఇస్తే అవసరమైన ఏర్పాట్లు చేసుకునేందుకు వీలుగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు.

ఆందోళన

## నవరత్నాలు పేరిట నయవంచనకు దిగుతున్నారు

నవరత్నాలు పేరుతో ప్రజలను నయవంచనకు గురి చేశారని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలం పలుదేవర్లపాడు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' జరిగింది. ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు, ప్రజా వ్యతిరేక విధానాలపై ముద్రించిన కరపత్రాలను వైవీ ఆంజనేయులు పంచిపెట్టారు. ముఖ్యమంత్రి జగన్ రైతులను, ప్రజలను దగా చేస్తున్నాడన్నారు.

ఆగ్రహం

## గొల్లపూడిలో జరిగిన ఘటనలు పిరికిపంద చర్య

ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని చేస్తున్న సేవా కార్యక్రమాలు, గొల్లపూడిలో టిడిపి కార్యాలయానికి తాళాలు వేసి అడ్డుకోవడం వైసిపి ప్రభుత్వ పిరికిపంద చర్యలకు తార్కాణమని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ అన్నారు. తిరువూరులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగా వైసిపి ప్రభుత్వం చేసిన పిరికిపంద చర్య అని ఘాటుగా విమర్శించారు. త్వరలోనే మూల్యం చెల్లిస్తామన్నారు.

# దక్షిణ కోస్తా



> రాష్ట్ర పరిస్థితులను వివరిస్తూ ఉద్యోగులు గవర్నర్‌ను ఆశ్రయించారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గవర్నర్ తక్షణమే వైసిపి ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలి.
>
> – పాశిం సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే



## మార్పు తథ్యం

చేరికా

### టిడిపిలో చేరిన వైసిపి సర్పంచ్ అభ్యర్థి యామ

ప్రకాశం జిల్లా రాచర్ల మండలం అనుములపల్లిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికిలో గిద్దలూరు టిడిపి ఇన్చార్జి ముత్రముల అశోక్ రెడ్డి సమక్షంలో అనుములపల్లి పంచాయతీ రెండో వార్డు మెంబరు యామ వెంకటేశ్వర్లు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి  పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రభుత్వంపై అసంతృప్తితోనే పార్టీని వీడినట్లు యామ తెలిపారు.

యోగక్షేమాలు

### పలువురు టిడిపి నేతలకు ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

అద్దంకి టిడిపి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. అద్దంకి మండలం గోవాడలో అనారోగ్యంతో బాధపడుతున్న జొన్నలగడ్డ శామ్ బాబును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే గుండె శాస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న రావిపాటి వీరయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

శుభపరిణామం

### వైసిపి నుంచి టిడిపిలో చేరిన 20 కుటుంబాలు

ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలం, రామచంద్ర కోట గ్రామ ఎస్సీ పరమటపాలెంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో వైసిపి నుంచి గత ఎన్నికలలో సర్పంచ్‌గా పోటీ చేసిన సింగపోగు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వారి అనుచరులు టిడిపిలో చేరారు. దోర్నాల మండల టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనుములపల్లెలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు టిడిపి ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, ఇతర పార్టీ నేతలు

# వైసిపి ప్రభుత్వం భూస్థాపితానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు: ముత్తుముల

పాలన అధ్వానం

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాచర్ల మండలం, అనుమలపల్లెలో గిద్దలూరు టీడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో  ఏర్పాటు చేసిన రచ్చబండలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక మాంద్యంతో కుదేలవుతోందని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందంటే ఆర్థిక కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునన్నారు. రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చేసి ప్రతి ఒక్కరి నెత్తిమీద అప్పుల మూటను పెట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఛీదరించుకునే స్థాయికి ప్రభుత్వం దిగజారిపోయిందన్నారు. ప్రజలందరూ ఏకమై వైసీపీని తరిమికొడుతూ జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నాడు తెలుగుదేశం హయాంలో రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు భరోసా నిచ్చారని, దేశ చరిత్రలో కార్యకర్తలకు భరోసాగా నిలిచిన పార్టీ తెలుగుదేశం అని, చంద్రన్న బీమాతో పేదలకు టిడిపి అండగా నిలిచిందని ప్రజలకు గుర్తు చేశారు. ఈ విధంగా వైసిపి ప్రభుత్వం తమ కార్యకర్తలకు అండగా ఉంటుందా అని ప్రశ్నించారు.

> **జోస్యం**
>
> **వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం**
>
> మళ్లీ అలాంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే టిడిపి అధికారంలోకి రావాలని, వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం అశోక్ రెడ్డి అన్నారు. మళ్లీ సీఎంగా చంద్రబాబు చూసే అవకాశం ఉంటుంది. ప్రజలంతా ఆ దిశగా ఆలోచించి ఓటువేయాలన్నారు.



పామూరు మండలం నర్రమారెళ్లల్లోని 15 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వారికి టిడిపి ఇన్‌చార్జి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి నాయకులు పార్టీలోకి ఆహ్వానించి, పార్టీ కండువా కప్పారు.

### చెక్కులు బౌన్స్ అయ్యాయని ప్రచారం చేస్తారా?

ఇటీవల కందుకూరు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన టిడిపి కార్యకర్తలకు అందించిన చెక్కులు బౌన్స్ అయ్యాయంటూ వైసిపి సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఖండించారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటన వల్ల ఎనిమిది మృతుల కుటుంబాలకు రూ.15 లక్షలు ఆర్థిక సహాయం అందించామని. ఆయా కుటుంబాలు వారు చెక్కులు మార్చుకోవటం ద్వారా సహాయం అందుకున్నారని తెలిపారు. అయితే ఒక చిన్న తప్పును బూచిగా చూపి, చెక్కులు బౌన్స్ అయ్యాయని వైసిపి ఫేక్ ప్రచారం చేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



“ రాష్ట్రం ఏ దిశగా పోతుందో ఎవరికీ అర్థం కావట్లేదు. అప్పులతో కాలం గడుపుతున్న సీఎం జగన్ సామాన్యుడి ఇబ్బందులను మాత్రం పట్టించుకోవట్లేదు.

- దొమ్మాలపాటి రమేష్, టిడిపి మదనపల్లి ఇన్‌చార్జి

## సంక్షిప్తం

నిరసన

### వైసిపి మూడున్నరేళ్ల పాలనలో పేదలకు ఆర్థిక ఇబ్బందులు

వైసిపి మూడున్నరేళ్ల పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే, నిత్యావసర ధరలు అమాంతం పెరిగిపోతుంటే ప్రజలంతా ఇదేం ఖర్మ అని ప్రశ్నిస్తున్నారని టిడిపి ప్రొద్దుటూరు నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ జీవీ ప్రవీణ్ కుమార్‌రెడ్డి అన్నారు. నియోజక వర్గంలోని 8వ వార్డు సంజీవ నగర్‌లో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు.

విజ్ఞాపన

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో రామగోపాల్‌రెడ్డిని గెలిపించండి

వచ్చే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని టిడిపి డోన్ నియోజకవర్గ యువ నాయకుడు ధర్మవరం గౌతమ్ రెడ్డి, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, భూమిరెడ్డి సాయి శ్రీనివాసరెడ్డి, టిడిపి డోన్ మండల అధ్యక్షుడు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డోన్ పట్టణంలో శుక్రవారం వారు పర్యటించారు.

శిక్షణ

### కమలాపురంలో టిడిపి నేతలకు ఆర్టీఎస్ శిక్షణ

టిడిపి ట్రైనర్ల ఆర్టీఎస్ శిక్షణ శిబిరం శుక్రవారం కమలాపురం టిడిపి కార్యాలయంలో జరిగింది. టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, కమలాపురం నియోజకవర్గంలోని క్లస్టర్ కమిటీ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కమిటీ ఇన్‌చార్జులకు ఈ శిక్షణ ఇచ్చారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరులోని 8వ వార్డులో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

సీరియస్

### కడప హజ్ హౌస్‌పై ప్రైవేట్ పెత్తనం సరికాదు

టిడిపి హయాంలో రూ.28 కోట్లతో కట్టిన హజ్ హౌస నేటి ప్రభుత్వ పాలనలో సంఘ విద్రోహ చర్యలకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తున్నారని టిడిపి కడప ఇన్‌చార్జి అమీర్‌బాబు అన్నారు. కడప షాహీ దర్బార్‌లోని బ్యాంక్వెట్ హాల్లో శుక్రవారం ప్రతిపక్ష పార్టీల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అమీర్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ హజ్ హౌసను ప్రైవేట్ వారికి ఇస్తామని వైసిపి నాయకులు చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు.

# నాసిరకం విత్తనాల సరఫరాతో రైతుల ఉసురు తీస్తున్నారు

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి రాయచోటి ఇన్‌చార్జి రమేష్‌కుమార్‌రెడ్డి

నాణ్యమైన పొద్దు తిరుగుడు విత్తనాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని టిడిపి రాయచోటి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం శుక్రవారం మండలం లోని రాచపల్లి పంచాయతీలోని మంగళపల్లి, చిన్న కొండవాండ్లపల్లి, సిద్రవాండ్ల పల్లి, కొలిమికాడపల్లి, రాజుపల్లి, వడ్డేపల్లి, కొవ్వూరు వాండ్లపల్లి, కొమ్మురు వాండ్లపల్లి గ్రామాల్లో జరిగింది. అనంతరం గ్రామాల్లో ఆయనకు మహిళలు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు నాణ్యమైనవి ఇవ్వకుండా నాసిరకం ఇస్తున్నారని, ఫలితంగా రైతులు నష్టపోతున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో అధికార పార్టీ వారికే విత్తనాలు ఇస్తున్నారని, మిగతా రైతులు బ్లాక్‌లో రూ.3 వేల నుంచి రూ.3,500 వరకు డబ్బు పెట్టి కొనుగోలు చేయాల్సి వచ్చిందని, ఇంటింటి ప్రచారంలో రైతులు, ప్రజలు అనేక సమస్యలు వివరిస్తున్నారన్నారు. విత్తనాలు నాసిరకంగా పంపిణీ చేయడంతో రైతులు చాలావరకు నష్టపోతున్నారని చెప్పారు.

మండిపాటు

### వైసిపి వారికే పంట పరిహారం

అధిక వర్షాలు పడటంతో పంటలు చాలావరకు దెబ్బతిన్నాయని, రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం కూడా ఇవ్వకుండా పార్టీ నాయకులకే ఇచ్చిందని రమేష్ కుమార్‌రెడ్డి తెలిపారు. అసలు రైతులు దగాకు గురవుతున్నారని అన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా రాయచోటిలో పర్యటిస్తూ స్థానిక సమస్యలు తెలుసుకుంటున్న టిడిపి నేత రమేష్ కుమార్‌రెడ్డి

చైతన్యరథం
https://www.telugudesam.org/

"శవాలపైనా. చివరికి మరణించిన వారి కుటుంబాలకు చేసే సాయంపైనా వికృత రాజకీయాలు చేయడం కేవలం వైసీపీకే సాధ్యం.నాయకుడు దొంగ పనులు చేస్తే. అనుచరులు వెధవ పనులే చేస్తారు. - నారా లోకేశ్, టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

మాజీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దాగలమర్రి . వనిపెంట గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని చేపట్టి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.

డిమాండ్

## అన్నా క్యాంటీన్లు వెంటనే తెరవాలి

రాష్ట్రంలో మూసివేసిన అన్న క్యాంటీన్లు వెంటనే తెరవాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కనీసం పండుగ దినాల్లో కూడా నిత్యావసరవస్తువులు ఉచితంగా అందజేయడం లేదన్నారు. దీంతో అన్న క్యాంటీన్ వద్ద పేదలు తృప్తిగా భోజనం చేస్తున్నారన్నారు. పాలకొల్లు ట్యాక్సీ స్టాండ్ వద్ద అన్న క్యాంటీన్లో 761వ రోజు పేదలకు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారు.



సిఐడి

## అయ్యన్న ఇంటికి మరోసారి సిఐడి

టీడీపీ నేత. మాజీమంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడి నివాసానికి మరోమారు సీఐడీ అధికారులు వచ్చారు. నర్సీపట్నంలో వున్న అయ్యన్న తనయుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల విజయ్‌కి 41ఏ నోటీసు ఇవ్వడానికి శుక్రవారం సీఐడీ అధికారులు నర్సీపట్నం వచ్చారు. అయితే విజయ్ లేకపోవడంతో ఆయన తల్లి పద్మావతికి నోటీసు అందజేసిన అనంతరం సీఐడీ అధికారులు వెనుదిరిగారు. దీంతో అయ్యన్న అభిమానులలో కలకలం మొదలైంది.

పూజ

## లోకేశ్ పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం వరదరాజ స్వామి ఆలయంలో శుక్రవారం టీడీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుప్పం నుండి ప్రారంభం అయ్యే యువగళం పాదయాత్రకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా సక్రమంగా జరగాలని పూజలు నిర్వహించినట్లు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. జగన్ పాలనలో అన్ని వర్గాల వారికి అన్యాయమే జరిగిందన్నారు. ముఖ్యంగా యువతను ఉద్యోగాలపేరుతో మోసం చేసారన్నారు. ఆ మోసాలను బయటపెట్టేందుకు లోకేశ్ పాదయత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పులివర్తి నాని, గౌనివారి శ్రీనివాసులు, మునిరత్నం. ఖాధర్ భాషా మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటూ

# రాష్ట్రంలో సైకో పాలనపై అలుపెరుగని పోరు

### సీనియర్లతో నారా లోకేష్ టెలికాన్ఫరేన్స్ యువగళంపై సూచనలు సలహాలు

మూడున్నర ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు ఒక సైకోపై పోరాడుతున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం తన యువగళం పాదయాత్ర సందర్భంగా పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు. ఎంపీలు. ఇన్ చార్జీలు, పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ. బీసీ సాధికారత సమితి సభ్యులు, అనుబంధాల సంఘం నాయకులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి అధికారం, ప్రతిపక్షం కొత్త కాదనీ. కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితులు వేరు. గతంలో ఎప్పుడూ ఇంత సైకో పాలన చూడలేదనీ అన్నారు. కార్యకర్తలు, నాయకుల్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి కేసులు పెట్టి వేధించారని. అయినా కేడర్ ఎక్కడా తగ్గకుండా పోరాడారని ప్రశంసించారు. టిడిపికి బలం కార్యకర్తలు, నాయకులే అంటూ మనం అధికారంలో ఉన్నప్పుడు జగన్‌లా చేసుంటే వైసిపి ఉండేది కాదని అన్నారు. కానీ మన వాళ్ళు అలా కాదు. ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకోమని తొడకొట్టారనీ అన్నారు. పసుపు జెండా కోసం ప్రాణం ఇచ్చే బ్యాచ్ మనదనీ చెప్పారు. ప్రజలంతా ఎన్నో ఆశలతో జగన్‌కి ఒక్క ఛాన్స్ ఇచ్చారు. కానీ ఆయన ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదనీ విమర్శించారు. ప్రజలు 151 సీట్లు ఇచ్చినందుకు వారికోసంఎన్నో గొప్ప పనులు చెయ్యొచ్చు. కానీ జగన్ కేవలం కక్ష సాధింపు కోసమే అధికారాన్ని వాడుకున్నారని ఆరోపించారు. ప్రజల్లో ఏ వర్గం సంతోషంగా లేరని, జగన్‌పై ప్రజల్లో ద్వేషం కనిపిస్తుందన్నారు. మహిళలు, రైతులు, యువత, ఉద్యోగస్తులు ఆఖరికి పోలీసులు కూడా వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. జగన్ లిక్కర్, సాండ్, మైనింగ్ మాఫియాలతో రాష్ట్రాన్ని, ప్రజల్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలపై భారాన్ని విపరీతంగా పెంచారని. కరెంట్ ఛార్జీలు. నిత్యావసర సరుకుల ధరలు. ఆర్టీసీ ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచేశారని విమర్శించారు. పేద వాడికి అన్నం పెట్టే అన్న క్యాంటిన్ ఎత్తేయడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు.

# మత్స్యకారులకు జగన్ చేసింది ఏమి లేదు: అనిత

మత్స్యకారులకు జగన్ చేసింది ఏమి లేదని మాజీ ఎమ్మెల్యే అనిత అన్నారు. పాయకరావుపేటలో నక్కపల్లి మండలంలో బంగారమ్మపేట, పెద్దతినార్ల గ్రామలలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ మత్స్యకారులకు చంద్రబాబు చేసిన అభివృద్ధి తప్ప జగన్ ఏమి చేయలేదని విమర్శించారు. మత్సకారులకు జగన్ డీజిల్‌పై ఇస్తానన్న సబ్సిడీ విషయంలో మాట తప్పారన్నారు. సంక్షేమ పథకాలు విషయంలో జగన్ 50 శాతం మందికే ఇస్తూ కోతలు విధిస్తున్నారు అన్నారు. జగన్ ప్రభుత్వంకు చమర గీతం పాడాలి అని ప్రజలు అంతా ఎదురు చూస్తున్నారన్నారు.



LISTEN

మత్సకారులను పూర్తిగా మోసం చేయడంతో ఇదేం ఖర్మ మా మత్సకారులకు అని వారు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

2011



తెలుగు దర్శకుడు ఇ వి వి సత్యనారాయణ వర్థంతి. జంద్యాల శిష్యుడైన ఇవివి చెవిలో పువ్వు చిత్రం ద్వారా పరిచయం అయ్యారు.




చైతన్యరథం

శనివారం, 21 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు



### జైత్ర యాత్ర

1965 ఇండో - పాక్ యుద్ధ సమయంలో 180 మంది సినీపరిశ్రమకు చెందిన వారితో 2,680 మైళ్ళు "జైత్రయాత్ర" చేసి 10 లక్షల రూపాయలు, 4000 గ్రా బంగారం, 200 రిస్ట్ వాచ్చిలు, 400 ఫౌంటైన్ పెన్నులు, 1 లారీ నిండా బట్టలు, వస్తువులు సేకరించి 'దేశరక్షణ నిధి'కి విరాళంగా అందించిన దేశభక్తుడు అన్న ఎన్.టి.ఆర్.

-శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## మహాప్రభో జీతాలు: గవర్నర్‌కు వేడుకోలు

మహాప్రభో, మాకు నెల నెల జీతాలు ఇప్పించండి. ఇది రాష్ట్ర గవర్నర్‌కు ప్రభుత్వ ఉద్యోగుల విన్నపం. ఇలా అడగడం దేశ చరిత్రలోనే బహుశా తొలిసారి కావచ్చు. జగన్ అధికారం చేపట్టాక ఉద్యోగుల పరిస్థితి దీనంగా మారింది. గతంలో ఎన్నడూ లేని మాదిరి జీతాలు, పెన్షన్లు, పదవీ విరమణ చేసిన వారికి ప్రయోజనాలు సకాలంలో రావడం లేదు. ప్రతి నెల ఇదే పరిస్థితి కావడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఉద్యోగులు గవర్నర్‌ను కలిసి విన్నవించుకోవలసి వచ్చింది. అప్పు పుడితే తప్ప జీతాలు ఇవ్వలేని పరిస్థితి వచ్చిందంటే రాష్ట్ర ఖజానా దివాలా తీసినట్టే భావించాలి. జనవరి నెల జీతాలు ఫిబ్రవరిలో కూడా ఇవ్వలేమని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్న మాట గమనిస్తే రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ ఏర్పడిందని అనుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకు సంబంధించి మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఒక జీవో విడుదలైంది. ఉద్యోగులకు గడచిన నెల జీతాలు మరుసటి నెల ఒకటో తేదీన తప్పనిసరిగా చెల్లించాలన్నది ఆ జీవో సారాంశం. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నిబంధనలోని 72వ ఆర్టికల్ ప్రకారం జీవో ఎంఎస్ నెంబర్ 223 పేరుతో ఈ జీవో 17-4-1998న జారీ అయింది. అంటే కచ్చితంగా ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలన్నది ఈ జీవో ముఖ్య ఉద్దేశం. ఉద్యోగులకు ప్రభుత్వం డిఏల రూపంలో రూ. 7 వేల కోట్లు బకాయి ఉంది. గతంలో పీఆర్సీ సందర్భంగా ఉద్యోగులకు రూ. 2500 కోట్ల కోట్లు ఇవ్వాల్సి ఉంది. మర్చిపోయింది. వీటిని పరిశీలిస్తే ప్రభుత్వానికి హక్కులపై ఉన్న అవగాహన బాధ్యతలపై లేదని అర్థమవుతోంది.

## ధాన్యం సేకరణపై మారిన మాటలు

జగన్ ప్రభుత్వంలోని మంత్రులకు విషయ పరిజ్ఞానం అంతగా ఉండదన్న విషయం చాలా సార్లు నిరూపితమైంది. పౌరసరఫరాల శాఖ మంత్రిది అదే తీరని మరో మారు రుజువయింది. ప్రభుత్వం ధాన్యం సేకరణ నిలిపివేసిందంటూ వెలువడిన వార్తలపై ఆ శాఖ మంత్రి ఇచ్చిన వివరణ అందుకు అద్దం పడుతోంది ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలు మూసేసినా మరో రైతు భరోసా కేంద్రం ద్వారా తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చామంటూ మంత్రి సర్దుకున్నారు. శ్రీకాకుళం విజయనగరం జిల్లాల్లో ఈ వారం ఎంత ధాన్యం సేకరించారో చెప్పాలని కోరగా పౌరసరఫరాల సంస్థ ఎండి ఆ వివరాలు ఇస్తారంటూ సమాధానం దాటవేశారు. తర్వాత ఆ ఎండి కూడా వివరాలు చెప్పకపోవడం కొసమెరుపు.

## తెలుగు రాష్ట్రాల్లో మరో సంచలనం: లోకేష్ యువగళం పాదయాత్ర




శ్రీనివాస ప్రసాద్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. పాదయాత్ర ప్రారంభానికి ముందే వివిధ వర్గాలలో దానిపై ఆసక్తి నెలకొంది. కుప్పంలో ఈనెల 27వ తేదీన ప్రారంభం కానున్న పాదయాత్ర ఏకధాటిగా 400రోజులపాటు కొనసాగనున్నది. తెలుగు రాష్ట్రాలలో ఇప్పటివరకు జరిగిన వాటికి భిన్నంగా లోకేష్ పాదయాత్ర కొనసాగనున్నది. పేరుకు యువగళం అని పెట్టినా పాదయాత్రలో లోకేష్ అన్నివర్గాల ప్రజలను కలుసుకోనున్నారు. కొత్తగా ఓటుహక్కు వచ్చిన వారు, యువత ఎక్కువగా తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు తాజాగా నిర్వహిస్తున్న రోడ్‌షోలు, బహిరంగ సభలలో ఈ విషయం స్పష్టం అయింది. టీడిపి స్థాపన నాటి స్ఫూర్తి, లక్ష్యాలు నేటి యువతలో చాలామందికి తెలియదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో వివిధ రంగాలకు ఇచ్చిన ప్రాముఖ్యత ఫలితంగా వచ్చిన ఐటీ విప్లవం ప్రధానంగా యువతపై ప్రభావం చూపుతోంది. లోకేష్ పాదయాత్ర స్పందర్భంగా ఆ స్ఫూర్తిని మరింత పెంపొందించడంతో పాటు తెలుగుదేశం ప్రాధాన్యత వివరించనున్నారు. లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు అన్నీ ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ రూపొందించుకున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె అచ్చన్నాయుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు,పరిశీలకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ వారికి దిశానిర్దేశం చేస్తున్నారు. పాదయాత్ర ప్రారంభానికి 2 వారాల ముందే నిబంధనల ప్రకారం పోలీసు శాఖను అనుమతి కోరారు. అయితే ఇప్పటివరకు ఆ దిశగా అనుమతి రాకపోవటం పార్టీ శ్రేణులను కలవర పరుస్తోంది. ప్రతి నియోజకవర్గం లోనూ కనీసం 3రోజుల పాటు పాదయాత్ర కొనసాగేలా ప్రణాళిక రూపొందించారు. బహిరంగ సభలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకుండా వీలైనంత ఎక్కువ మందిని కలుసుకునేందుకు లోకేష్ ఆసక్తి కనబరుస్తున్నారు. పాదయాత్ర ప్రారంభం రోజు సంఘీభావం తెలిపేందుకు 175 నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, అనుబంధ సంఘాల నాయకులు కుప్పం వెళ్లేందుకు సన్నాహాలు జరుపుకుంటున్నారు. అనుక్షణం ప్రజాసేవలో మమేకం కావటం, అవసరార్థుల కన్నీరు తుడవడంలో ఎంతో సంతృప్తి వుంటుంది. అందుకే లోకేష్ ఆ మార్గాన్ని ఎంచుకున్నారు. కక్ష సాధింపు రాజకీయాలకు పెద్ద పీట వేస్తున్న వర్తమాన పరిస్థితుల్లో లోకేష్ అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో గడప గడపకు తిరుగుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు జరుపుతున్నారు. నియోజకవర్గంలో సొంతంగా 13 రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుపుతుండటం, ప్రజాసేవా పట్ల లోకేష్‌కు ఉన్న నిబద్ధతకు నిదర్శనం.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపికి అధికారం కోల్పోయే రోజుల దగ్గరపడ్డాయి. యువతను అన్ని రకాలుగా మోసం చేసింది వైసిపి. అధికారంలోకి వచ్చి మెగా డీఎస్సీ హామీని అటకెక్కించి ఉద్యోగులకు నిరాశే మిగిల్చారు.

- ఎరిక్షన్‌బాబు, గూడురు ఇన్‌చార్జీ

ఏమన్నారంటే



## దండుగా మారి సలహాదారులు: పట్టాభి

రాష్ట్ర హైకోర్టు సలహాదారుల నియామకంపై తీవ్రమైన వ్యాఖ్యలుచేసినా జగన్‌కు సిగ్గులేదని, తనకు ఊడిగంచేస్తూ, తన చీకటివ్యాపారాల్ని కాపాడుతూ, తాను చెప్పినట్టు వినేవారినే ముఖ్యమంత్రి సలహాదారులుగా నియమిస్తున్నాడని , ప్రజలు, రాష్ట్రంకోసం పనిచేయాలన్న ఆలోచన ఇసుమంతైనా లేదని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. 'సలహాదారుల నియామకం ప్రమాదకరం. సమాంతరప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినట్టేనని హైకోర్టు అన్నదని ఆయన చెప్పారు. గతంలో ప్రభుత్వాలు, వివిధరంగాల్లో నిష్ణాతులైన వారై ఉండి, రాష్ట్రానికి మేలుచేసేవారినే నియమించేవారని అన్నారు.



## సిఎం వెంటనే రాజీనామా చేయాలి: అశోక్‌బాబు

జీతాల కోసం ఉద్యోగులు గవర్నర్‌ను కలవడం దేశంలోనే మొదటిసారని జగన్ వెంటనే రాజీనామా చేయాలని ఎమ్మెల్సీ అశోక్ బాబు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పరిపాలన ఎంత దిగజారిందో ఈ చర్యే అందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఫైనాన్స్ ఎమర్జెన్సీ వచ్చిందన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని గట్టెక్కించాలంటే కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. అవసరమైతే ఫైనాన్స్ ఎమర్జన్సీ విధించి రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షమన్నారు.



## ప్రభుత్వాన్ని బంగాళాఖతంలో కలపడం ఖాయం

ప్రజాకంటక ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడమే ఖాయమని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ అన్నారు. జగన్ నయవంచనకు బలైన దళిత, గిరిజన, బహుజన, మైనారిటీ వర్గాలకు నేనున్నానని ధైర్యం చెప్పేందుకే టిడిపి యువనేత నారాలోకేశ్ 'యువగళం' పేరుతో 27వ తేదీనుంచి ప్రజలతో మమేకం కాబోతున్నారన్నారు. లోకేశ్ ప్రజల్లోకి వెళితే తమప్రభుత్వ పునాదులు కదులుతాయన్న భయం ఇప్పటికే పాలకుల్లో మొదలైందన్నారు. ఆ భయం, వణుకుతోనే లోకేశ్ యాత్రకు ఇప్పటికీ ప్రభుత్వం అనుమతివ్వలేద న్నారు. జగన్ గతంలో యాత్రలు చేసినప్పుడు, అప్పటిప్రభుత్వాల అనుమతి తీసుకోలేదన్నారు.



## యువతను మోసం చేసిన జగన్: దేవినేని ఉమా

జగన్ పాలనలో యువతకు మోసం జరిగిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ నాడు జగన్ ముద్దులు పెడుతూ పాదయాత్ర చేస్తూ వాగ్ధానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తుంగలో తొక్కి పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా యువతకు 2 లక్షల 33 వేల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేసారన్నారు. ప్రతి వర్గానికి అన్యాయం చేసారన్నారు. ప్రజల ఆవేదన విని యువనేత నారా లోకేశ్ 27న తలపెట్టిన 'యువగళం' పాదయాత్రకు అన్ని వర్గాలవారు భాగస్వామ్యులవ్వన్నారు. పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పాలనతీరు



LISTEN

కడప నగర శివారులోని చెర్లోపల్లికి ఇటీవల సిమెంట్ రోడ్డు వేశారు. రోడ్డుకు ఆనుకునే వ్యవసాయ బావి ఉంది. రక్షణగోడ లేక ప్రమాదకరంగా మారింది.

## గుంటూరు దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు టిడిపి చెక్కులు అందజేత

గుంటూరు చంద్రబాబు సభలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు టీడీపీ అధినేత ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని శు క్రవారం గుంటూరులో మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందచేశారు. చంద్రబాబు ప్రకటించిన 5 లక్షల రూపాయల చెక్కులను స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి అందచేశారు. అలాగే పార్టీలోని మిగతా నాయకులు ప్రకటించిన ఆర్థిక సహాయంతో కలుపుకోని 10లక్షలు అందించారు. అనంతరం నక్కా ఆనందబాబు మీడియాతో మాట్లాడుతూ జనవరి1వ తేదీ నూతన సంవత్సరం రోజున గుంటూరు చంద్రబాబు సభలో జరిగిన తొక్కిసలాట ఘటనను వైసీపీ ప్రభుత్వం అనవసర రాద్ధాంతం చేస్తుందన్నారు. సభకు అన్నిరకాల అనుమతులు తీసుకున్నా అనేకరకలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నామని, చివరకు పోలీసులను కూడా లేకుండా చేసి ప్రభుత్వ వైఫల్యం గానే తొక్కిసలాట జరిగిందన్నారు.

# జాతరొస్తోంది ఇంకెప్పుడు వేస్తారు రోడ్లు

ఆనందం



ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోలమాంబ జాతరకు మరో నాలుగు రోజులే సమయం ఉంది. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడ్డాక మొట్టమొదటి సారిగా జరగనున్న ఉత్సవాలు కావడంతో అధికార యంత్రాంగం, ఆలయ కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఒడిశా, విశాఖ నుంచి భారీగా భక్తులు రానున్నారు. వారికి తగ్గట్లుగా సౌకర్యాలు కానరావడం లేదు. సిరిమాను తిరిగే రోడ్లు సైతం అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. సువర్ణముఖి వంతెన సమీపంలో రోడ్డు దారుణంగా ఉంది. వారధి ప్రాంతం నుంచి మజ్జిగౌరి ఆలయం వరకు పెద్దపెద్ద గుంతలున్నాయి. వాటిలో మురుగు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటుగా బొబ్బిలి, సాలూరు, సీతానగరం మండలాల్లోని దాదాపు 50 గ్రామాల వారు వస్తారు. ఇటీవల ఇక్కడ ప్రమాదాలు జరిగాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, నేటికీ చర్యలు తీసుకోలేదు. శంబరలో సిరిమాను ఉంచే గద్దె ప్రాంతం ప్రమాదకరంగా ఉంది. తొలి రోజు ఇక్కడకు పెద్దఎత్తున భక్తులు చేరుకుని దర్శనాల అనంతరం ఆలయానికి వెళ్తారు. ఇక్కడున్న పెద్ద కాలువలపై పలకలు ఏర్పాటు చేయలేదు. వెంటనే ప్రభుత్వం దృష్టిసారించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రయాణాలకు వెళ్లాలనుకున్నప్పుడు వచ్చే పెద్ద సందేహం ఎక్కడికి వెళ్లాలి? ఇది నిర్ణయించుకున్న తరువాత హాస్టల్స్, హెూటల్స్‌లో మీ బసను ముందే బుక్ చేసుకోవడం ద్వారా ఎలాంటి చింతలేని ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు.

# వంజంగి అందాలు పర్యాటకుల ఆనందాలు

విశాఖపట్నం జిల్లాలో శీతకాలం అందాల గురించి మాట్లాడితే వెంటనే లమ్మసింగి పేరు చెబుతారు. నిజానికి అంతకంటే అద్భుతమైన ప్రకృతి రమణీయ దృశ్యాలకు పాడేరు ఏజెన్సీ నెలవైంది. విశాఖ మన్యంలోని పాడేరు, వంజంగి హిల్స్‌లో అబ్బుర పరిచే రమణీయ దృశ్యాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. దానితో భారీ స్థాయిలో పర్యాటకులు పాడేరు ఏజెన్సీకి పోటెత్తుతున్నారు. ప్రతిరోజూ సూర్యోదయం కాగానే కళ్ల ముందు సాక్షాత్కరించే మంచు దుప్పటి, చేతికి అందేంత దూరంలో తేలియాడే మబ్బులు, చుట్టుపక్కల ప్రకృతి అందాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. ఈ ఏడాది చలి మరింత ఎక్కువగా ఉండడంతో గతంలో కంటే విశాఖ మన్యం మరిన్ని కొత్త అందాల్ని సంతరించుకుంది. వాటిని ఆస్వాదించడానికి, పాడేరు దగ్గర ఉన్న వంజంగి కొండల పైనుంచి సూర్యోదయాన్ని కళ్లారా చూడడానికి పర్యాటకులు భారీగా వస్తున్నారు. ఎత్తైన కొండల మధ్యలో నిలబడి తమను తాకుతూ వెళ్లే మబ్బులను చూడడం ఒక తీయని అనుభూతిగా వారు గుర్తుంచుకొంటున్నారు. శని,ఆది వారాలకు తోడు సంక్రాంతి శెలవులు కలిసి రావడంతో చిన్నా, పెద్దతో పాటు అధిక సంఖ్యలో యువత ఛలో పాడేరు అంటున్నారు. ముఖ్యంగా వంజంగి హిల్స్ తో పాటు సముద్ర మట్టానికి 4,500 అడుగుల ఎత్తున ఉన్న బోలెంగమ్మ పర్వత శిఖరం ప్రకృతి ప్రియులకు స్వర్గధామంగా మారింది. మారుమూల ఏజెన్సీలో ఉన్న ఈ ప్రాంతాన్ని ఏడాది వ్యవధిలో రెండు లక్షల మంది పర్యాటకులు సందర్శించి వెళ్లినట్లు అధికారులు చెబుతున్నారు. శీతకాలం వచ్చిందంటే చాలు ఇక్కడ చుట్టుపక్కల ఉన్న గిరిజన పల్లెలకు వంజంగి హిల్స్ పర్యాటక కేంద్రంగా గిరిజనులకు జీవనోపాధి సైతం కల్పిస్తోంది. విశాఖపట్నం నుంచి పాడేరుకు 117 కిలోమీటర్ల దూరం. ప్రయాణ సమయం 3 గంటలు. పాడేరుకు 8 కిలోమీటర్ల దూరంలో వంజంగి కొండలున్నాయి. పాడేరు నుంచి వంజంగి హిల్స్ జంక్షన్ వరకు పక్కా తారు రోడ్డు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి వంజంగి హిల్స్‌గా పేరొందిన బోనంగమ్మ కొండ వరకు సుమారు రెండు కిలోమీటర్ల వరకు మట్టి రోడ్డు ఉంది. జంక్షన్ నుంచి బోనంగమ్మ కొండకు కాలినడకన వెళ్తే రెండు గంటలు సమయం పడుతుంది. విశాఖ మన్యం వంజంగిలో ప్రకృతి అందాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఎత్తయిన కొండల మాటున సూర్యోదయాన్ని చూసేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు.

వంజంగి కొండలపై మేఘాలు కమ్ముకున్నప్పుడు, పొగమంచు నది ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నట్లు అనిపిస్తుంది. ట్రెక్కర్లు మేఘాల పైన నడుస్తూ, తేలుతున్న అనుభూతిని పొందుతారు. పట్టణ జీవితంతో అలసిన వారికి కాస్త మానసిక ఉల్లాసాన్ని అందించేందుకు వంజంగి టూర్ ప్లాన్ సరైన ఎంపిక.



కళలు



## శాస్త్రీయ నృత్య రీతుల్లో ఒకేటే 'మణిపురి నృత్యం'

భారతదేశంలోని ముఖ్యమైన శాస్త్రీయ నృత్య రీతుల్లో ఒకటి మణిపురి. వైష్ణవ మతం ఆధారంగా రూపొందించబడిన ఇతివృత్తాలకు, రాధాకృష్ణుల ప్రేమకథపై దృష్టి సారించే 'రాస్ లీల' నృత్య నాటకాల యొక్క అద్భుతమైన ప్రదర్శనకు ప్రసిద్ధి చెందింది. ఈ నృత్య రూపంలో భాగమైన ఇతర ఇతివృత్తాలు శక్తి, శైవ మతం మరియు మణిపురి పండుగ "లై హరోబా" సందర్భంగా ఉమంగ్ లై అనే సిల్వాన్ దేవతలపై ఆధారపడి ఉంటాయి. ఈ నృత్య రూపానికి భారతదేశంలోని మణిపూర్‌లోని ఉత్తర రాష్ట్రానికి పేరు పెట్టారు. అయితే ఇది పురాతన సంస్కృత హిందూ గ్రంథమైన 'నాట్య శాస్త్ర' గ్రంథంలో పాతుకుపోయింది. భారతీయ, ఆగ్నేయాసియా సంస్కృతి నుండి కలయికను ఈ శైలిలో చూడొచ్చు. మణిపూర్‌లో శతాబ్దాలుగా ఉన్న నృత్య సంప్రదాయం 'రామాయణం", "మహాభారతం" వంటి గొప్ప భారతీయ ఇతిహాసాల్లో ప్రతిబింబిస్తుంది. మణిపూర్ దేశీయ నృత్యకారులను గంధర్వులు అని పిలుస్తారు. మణిపురి నృత్యం మతపరమైన కళారూపం. హిందూ వేడుకలు మరియు వివాహం వంటి ఇతర ముఖ్యమైన వేడుకల ఆధ్యాత్మిక విలువను తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

## కలంకారికి ప్రాణం పోస్తున్నారు

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో మారుమూల పల్లె మాధవమాల గ్రామం. ఇక్కడ చేతివృత్తులతో బ్రతికే కుటుంబాలే ఎక్కువ. ఇక్కడి మహిళలు కలంకారికి ప్రాణం పోస్తున్నారు. మగువలు మగవారితో సమానమే అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు. పురుషులకు సమానంగా సంపాదిస్తూ, తోటి మహిళామణులకి ఆదర్శంగా నిలుస్తున్నారు. చేతివృత్తుల నైపుణ్యాభివృద్ధి సంస్థ, రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ గ్రామంలో కలంకారీ వృత్తిపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు శ్రీకాళహస్తికి చెందిన కలంకారి వస్త్ర వ్యాపారి సహకారం అందించారు. నైపుణ్యం ప్రదర్శించిన 20 మందికి పైగా మహిళలు ప్రస్తుతం కలంకారిపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. అంతేకాకుండా ఆర్థికంగా రోజురోజుకి అభివృద్ధి సాధిస్తున్నారు. వీరేకాకుండా తమ గ్రామం చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని మహిళలకు కలంకారి కళపై శిక్షణ ఇస్తూ వారికి అండగా నిలుస్తున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

బీజేపీని వీడే ప్రసక్తే లేదు. మంత్రి పదవిపై ఆలోచన లేదు. రాబోయే ఎన్నికలపైనే దృష్టి. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తెచ్చే ప్రయత్నమే లక్ష్యంగా అడుగులు.

– రమేష్ జార్కిహోళి, మాజీ మంత్రి





# శ్రీలంకకు అన్నివిధాలా సంఘీభావం జైశంకర్ రెండు రోజుల పర్యటన

శ్రీలంక ఆర్థిక వ్యవస్థలో ముఖ్యంగా ఇంధనం, పర్యాటకం, మౌలిక సదుపాయాల రంగాల్లో భారతదేశం ఎక్కువ పెట్టుబడులను ప్రోత్సహిస్తుం దని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శుక్రవారం అన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ద్వీప దేశానికి భారతదేశ సంఘీ భావం తెలిపారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చిన జైశంకర్ శు క్రవారం ఉదయం శ్రీలంక రాష్ట్రపతి రణిల్ విక్రమ సింఘేను కలిశారు. క్లిష్ట సమయాల్లో శ్రీలంకకు భారతదేశ సంఘీభావాన్ని తెలియజేయడమే కొలంబోను సందర్శించడంలో తన ప్రాథమిక ఉద్దేశమని ఆయన చెప్పారు. శ్రీలంక విదేశాంగమంత్రి, ఇతర మంత్రులతో తాను జరిపిన చర్చల్లో పరస్పర మైత్రి గురించి చర్చించామని తెలిపారు. శ్రీలంక ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేందుకు భారత్ క్రెడిట్‌లు, రోల్‌ఓవర్‌ల పరంగా సుమారు 4 బిలియన్ డాలర్లను పొడిగించింది. 'ఇది మాకు మొదట పొరుగువారి సమస్య. తమను తాము రక్షించుకోవడానికి భాగస్వామిని విడిచిపెట్టలే'దని ఆయన అన్నారు. శ్రీలంక రికవరీని సులభతరం చేయడానికి రుణదాతలు చురుకైన చర్యలు తీసుకోవాలని భారత్ గట్టిగా భావించిందని ఆయన అన్నారు. ఇతరుల కోసం ఎదురు చూడకూడదని, నమ్మిన దాన్ని చేయాలని భారతదేశం నిర్ణయిం చుకుందని, శ్రీలంక ముందుకు సాగేందుకు మార్గం సుగమం చేసేందుకు తాము ఐఎంఎఫ్‌కు ఫైనాన్సింగ్ హామీలను అందించామని తెలిపారు.

న్యాయం

## ముస్లింల బహు భార్యత్వంపై సుప్రీం విచారణకు కమిటీ

ముస్లింల్లో బహుభార్యత్వం, 'నికాహ్ హలాలా'ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించేం దుకు సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యులతో కూడిన తాజా బెంచ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. మునుపటి రాజ్యాంగ ధర్మాసనంలోని ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ ఇందిరా బెనర్జీ, జస్టిస్ హేమంత్ గుప్తా పదవీ విరమణ చేశారు.



చర్చనీయాంశం

## జోడో యాత్రలో నల్లకోట్‌తో రాహుల్

'భారత్ జోడో యాత్ర' తుది దశకు చేరుకుంది. ఇంతవరకూ రాహుల్ దేశవ్యాప్త పాదయాత్రలో చలిగాలు లను కూడా లెక్కచేయకుండా తెలుపురంగు టీషర్ట్‌తో పాల్గొంటూ వచ్చారు. ఇది రాజకీయ వర్గాల్లో చర్చనీయంశం కూడా అయింది. అయితే, తొలిసారిగా రాహుల్ శుక్రవారం నలుపురంగు రెయిన్ కోట్ వేసుకుని పాదయాత్రలో కనిపించారు.



సామరస్యం

## కేజ్రీకి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ లేఖ

ఢిల్లీకి చెందిన ఇద్దరు రాజ్యాం గాధికారుల మధ్య కొనసాగుతున్న అధికార పోరు నేపథ్యంలో ఎల్-జి వికె సక్సేనా శుక్రవారం సీఎం కేజ్రీవాల్‌కు లేఖరాశారు. తప్పు దోవ పట్టించే, అవమానకరమైన వ్యాఖ్యలు కేజ్రీవాల్ చేశారని ఆ లేఖలో ఆరోపించారు. కేజ్రీవాల్, డిప్యూటీ మనీష్ సిసోడియా, ఆప్ ఎమ్మెల్యేలతో జనవరి 16న రాజ్ నివాస్‌కు మార్చ్‌లో రాజకీయ విన్యాసాలు అవలంభించారన్నారు.

అభివృద్ధే లక్ష్యం

## స్థానిక సంస్థల అభివృద్ధికి కట్టుబడి ఉన్న అనుకూల పాలన అవసరం



స్థానిక సంస్థల్లో కూడా అభివృద్ధికి కట్టుబడి ఉన్న అనుకూలమైన పాలన అవసరమని నొక్కి చెబుతూనే, పౌర ఎన్నికలకు ముందు నగరంలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ముంబైలో "కాయకల్ప్" (పూర్తి పరివర్తన) హామీ ఇచ్చారు. శివసేన చీలిన తరువాత చీలిక వర్గం నేత ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో మోదీ తొలిసారి ముంబై ర్యాలీలో ప్రసంగించారు. ముంబై వ్యతిరేక ఆరోపణలను పరోక్షంగా ఎదుర్కోవడానికి మోదీ ప్రయత్నించారు. నగరాన్ని 'దేశ్ కి ధడ్కన్' (దేశ గుండె చప్పుడు)గా అభివర్ణించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేసిందని పేర్కొన్నారు.

కాంతికోసం

## ముందు చైనా, తర్వాత భూటాన్‌తో భారత్ చర్చలు

సరిహద్దు విషయమై చైనాతో చర్చలు జరిపిన వారం తర్వాత, భారత్ భూటాన్‌తో చర్చలు జరిపింది. భూటాన్‌లో భారత రాయబారి సుధాకర్ దలేలా చేసిన ట్వీట్‌లో 'మంచి సంభా షణలు, సానుకూల ఫలితాలు, భాగస్వామ్యాన్ని విస్తరించడం' ఈ చర్చల్లో చోటుచేసుకున్నాయి. చైనా, భూటాన్‌లు సమావేశమై సరిహద్దు చర్చలను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్న వారం రోజుల తర్వాత, భారత విదేశాంగ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా బౌద్ధ రాజ్యంలో రెండు రోజుల పర్యటన చేశారు. భూటాన్-చైనా సరిహద్దు చర్చలు భారత్‌కు ముఖ్యమైనవి.

చైతన్యరథం
https://www.telugudesam.org/



అణుశక్తి కలిగిన దేశం యుద్ధంలో ఓటమి అంచుకు చేరుకుంటే అది అణు యుద్ధానికి దారి తీస్తుంది. రష్యా ఓటమి కోసం ఎదురు చూస్తున్న నాటో దేశాలు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

- మెద్వెదేవ్, రష్యా మాజీ అధ్యక్షుడు




LISTEN

అనిత మన్నవ, శ్రీలత నార్ల, పద్మజ బేవర, తనూజ యలమంచలి, శిరీష నర్రా, అపర్ణ వీరమాచినేని, కల్పన కొంగర, కాంతి పరిముపల్లి, ప్రణీత కంతు, శ్వేత కాపూరి, పల్లి కుర్రే, పద్మ కోడె, మల్లి నన్నపనేని, రాధి కొట్నూరు, సుష్మ అమృతలూరి, దుర్గ చలసాని, కార్డల్ అచలసాని, సృష్ట, స్వర్ణ కమల్, రోహిత తన్నీరు, రమాదేవి మన్నవ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే

మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని జీడబ్ల్యూటీసీఎస్ పూర్వ అధ్యక్షురాలు, తెలుగు మహిళ ప్రాంతీయ కోఆర్డినేటర్ సాయిసుధ పాలడుగు అన్నారు. అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో తెలుగు మహిళ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సాయిసుధ పాలడుగు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల ఉన్న వివక్షతను పోగొట్టి పురుషులతో పాటు అన్నిరంగాల్లో సమానంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. నా తెలుగింటి ఆడపడుచులంటూ ఎంతో వాత్సల్యాన్ని చూపేవారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి మహిళలకు రాజ్యాధికార కట్టబెట్టారు. తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పారు. తెలుగుజాతికి ఆత్మగౌరవం ఎన్టీఆర్ ఇస్తే.. ఆత్మవిశ్వాసం చంద్రబాబు ఇచ్చారు. ఎన్టీఆర్ భావావేశాన్ని, భావజాలాన్ని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది. యూఎస్ లో మహిళలు ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పనిఒత్తిడి ఉన్నప్పటికీ పార్టీ కోసం సమయం కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారు. పార్టీలో మహిళల భాగస్వామ్యం ఇంకా పెరగాల్సిన అవసరం ఉంది. తెలుగుదేశాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావడం ద్వారానే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అర్పించినవారం అవుతాము.

రిటైర్డ్ ప్రిన్సిపల్ షకీరా బేగం మాట్లాడుతూ మహిళలు ఉన్నత విద్య అభ్యసించేందుకు పద్మావతి యూనివర్సిటీని ఏర్పాటుచేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచారు. అక్షరసేద్యంతో తెలుగుభాషను సుసంపన్నం చేశారు. మాతృభాషలోని మాధుర్యాన్ని తెలుగు ప్రపంచానికి రుచిచూపించారు. అక్షరాన్ని ఆయుధంగా మలచి సాహితీజగత్తును శాసించారు.

సహాయం

## ఉక్రెయిన్‌కు మరో 2.5 బిలియన్ల అమెరికా సాయం

రష్యా దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఉక్రెయిన్‌కు మరో 2.5 బిలియన్ డాలర్ల సైనిక సహాయ ప్యాకేజీని అమెరికా ప్రకటించింది. దీంతో మొత్తం అమెరికా సైనిక సహాయం 27.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్యాకేజీలో మరిన్ని కీలకమైన అదనపు వాయు రక్షణ మద్దతు కూడా ఉంది.



క్షమాపణ

## సీట్‌బెల్ట్ వివాదం క్షమాపణలు చెప్పిన రిషి సునాక్

బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ క్షమాపణలు చెప్పారు. ఒక వీడియో చిత్రీకరణ కోసం ప్రయాణంలో ఉన్న ఆయన స్వల్ప సమయంపాటు సీట్ బెల్ట్ తీశారు. ఇది విమర్శలకు తావివ్వడంతో డౌనింగ్ స్ట్రీట్ ప్రతినిధి వివరణ ఇచ్చారు. హడావుడిగా నిర్ణయం తీసుకోవడంలో జరిగిన పొరపాటు అది. ఒక చిన్న వీడియో క్లిప్ చిత్రీకరణ కోసం ప్రధాని తన సీట్ బెల్ట్‌ను తీశారు. అలాచేయడం తప్పని ఆయన అంగీకరించారు. దీనిపై ఆయన క్షమాపణలు తెలియజేశారు.

## సియోల్ నుంచి వందలాది మంది పరారీ

దక్షిణ కొరియా రాజధానిలో తాత్కాలిక గృహాల పరిసరాల్లో శుక్రవారం మంటలు వ్యాపించాయి, కనీసం 60 మంది వళ్లు కాలిన గాయాలయ్యాయి. 500 మంది నివాసితులు పారిపో యారు. సియోల్‌లోని గుర్యోంగ్ గ్రామంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువస్తున్నారని, గాయాలు లేదా మరణాల గురించి తక్షణ నివేదికలు లేవని అధికారులు తెలిపారు. 800 మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది ఇతర సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

## డ్రగ్స్ అక్రమ రవాణాకు 87 నెలల జైలుశిక్ష

భారత్, సింగపూర్‌ల నుంచి అక్రమంగా ఓపియాయిడ్‌లను అమెరికాకు దిగుమతి చేసిన నేరంపై భారతీయుడికి ఏడేళ్ల జైలు శిక్ష న్యాయస్థానం విధించింది. ఈ మాదక ద్రవ్యం విలువ 3.5 మిలియన్ డాలర్లుంటుంది. ప్రిస్క్రిప్షన్లు లేని వ్యక్తులకు మనీష్ కుమార్ మిలియన్ల కొద్దీ చట్టవిరుద్ధమైన, ఆమోదించని మాత్రలను అమెరికాకు అక్రమ రవాణా చేశారని బోస్టన్‌లోని ఫెడరల్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. కుమార్‌కు అమెరికా డిస్ట్రిక్ట్ కోర్ట్ జడ్జి మార్క్ ఎల్ వోల్ఫ్ 87 నెలల జైలు శిక్ష విధించారు.



అల్ ఖైదా లేదా ఇస్లామిక్ స్టేట్ సహా తనకు ఏ టెర్రరిస్టు గ్రూప్‌తోనూ సంబంధం లేదని గ్లోబల్ టెర్రరిస్ట్ అబ్దుల్ రెహ్మాన్ మక్కీ స్పష్టంచేశారు. లాహోర్‌లోని కోట్ లఖ్‌పత్ జైలు నుంచి ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. ఇటీవలే గ్లోబల్ టెర్రరిస్టుగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. మక్కీ తన సంస్థ నిర్వహించిన ముంబై 26/11 దాడి గురించి ప్రస్తావన చేయలేదు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# చిత్రం



"ఆర్ఆర్ఆర్ చిత్రం భారతదేశం తరపున ఆస్కార్‌కు అధికారికంగా ఎంట్రీ సాధించకపోవడం పట్ల నిరాశ చెందాను. అధికారికంగా ఎంట్రీ ఇస్తే బాగుంటుందని విదేశీయులు సైతం అనుకుంటున్నారు.

- రాజమౌళి



19

అంతర్జాతీయ పురస్కారం 'బాఫ్టా' అవార్డుల వేడుక ఫిబ్రవరి 19వ తేదీన జరగనుంది.



## రజినీకాంత్ చిత్రంలో తమన్నా భాటియా

సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్న, రజినీకాంత్, నెల్సన్ దిలీప్ కుమార్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న చిత్రం 'జైలర్'. మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో తమన్నా కూడా భాగమైంది. ఈ విషయాన్ని చిత్ర బృందం గురువారం అధికారికంగా ప్రకటించింది. తమన్నా ఈ చిత్ర సెట్స్‌లోకి అడుగు పెట్టినట్లు తెలియజేస్తూ ఆమె ఫస్ట్‌లుక్‌ను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో రజనీ జైలర్ ముత్తువేల్ పాండియన్‌గా కనిపించనున్నారు. ప్రియాంక మోహన్, రమ్యకృష్ణ, యోగిబాబు తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ స్వరాలందిస్తున్న ఈ సినిమా ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది.




## భారతీయ డాక్యుమెంటరీకి 'బాఫ్టా' నామినేషన్

అంతర్జాతీయ పురస్కారం 'బాఫ్టా' అవార్డుల్లో భారతీయ డాక్యుమెంటరీ చిత్రం నామినేషన్ దక్కించుకుంది. సౌనక్ సేన్ రూపొందించిన 'ఆల్ దట్ బ్రీత్స్' 2023 బాఫ్టా పురస్కారాల కోసం ఉత్తమ డాక్యుమెంటరీ విభాగంలో నామినేషన్ దక్కించుకుంది. గాయపడ్డ పక్షుల్ని రక్షించడమే లక్ష్యంగా జీవించే ఇద్దరు అన్నదమ్ముల కథతో ఢిల్లీ నేపథ్యంలో సాగుతుంది. ఈ విభాగంలో ఆల్ బ్యూటీ అండ్ ది బ్లడ్‌షెడ్', ఫైర్ ఆఫ్ లవ్', 'మూన్‌ఏజ్ డే డ్రీమ్', 'నవల్నీ' నామినేషన్లు దక్కించుకున్నాయి. ఇప్పటికే పలు అంతర్జాతీయ పురస్కారాలు గెలుచుకున్న రాజమౌళి 'ఆర్ఆర్ఆర్' చిత్రం 'బాఫ్టా'లో నామినేషన్ దక్కించుకోలేకపోయింది.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ మధ్య 3వ వన్డే మ్యాచ్ జనవరి 24న జరగనుంది.



## రాజీనామా చేసేది లేదు: బ్రిజ్ భూషణ్

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, ఎంపీ బ్రిజ్ భూషణ్ తన పదవికి రాజీనామా చేసేది లేదని తేల్చి చెప్పారు. బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మహిళా రెజ్లర్ వినేశ్ పోగట్ ఆరోపించిన విషయం తెలిసిందే. గత కొన్నిరోజుల నుంచి ఢిల్లీలో రెజ్లర్లు అంతా నిరసన కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ రంగంలోకి దిగినా సమస్య పరిష్కారం కాలేదు. అయితే శుక్రవారం మీడియాతో బ్రిజ్ భూషణ్ మాట్లాడుతూ తన పదవికి రాజీనామా చేసేది లేదని ఆయన స్పష్టం చేశారు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x న్యూజిలాండ్
(సా.1.30 నుంచి)

## గ్రూప్‌లో భారత్‌కు రెండో విజయం

### క్వార్టర్స్ చేరాలంటే క్రాస్‌ఓవర్స్‌లో గెలవాల్సిందే

హాకీ ప్రపంచ కప్‌లో టీమిండియా మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. 4-2 తేడాతో వేల్స్‌ను ఓడించింది. మ్యాచ్ తొలి అర్ధభాగంలోనే ఆధిక్యం సాధించి వేల్స్ జట్టుపై భారత జట్టు ఒత్తిడి పెంచింది. మ్యాచ్ 21వ నిమిషంలో షంషేర్ సింగ్ టీమ్ ఇండియాకు తొలి గోల్ చేశాడు. ఆకాశ్‌దీప్ సింగ్ మ్యాచ్‌లో అద్భుతమైన ఆటను కనబరుస్తూ.. 32వ, 45వ నిమిషాల్లో రెండు గొప్ప గోల్స్ చేశాడు. హర్మన్‌ప్రీత్ సింగ్ మరో గోల్ కొట్టాడు. మూడో మ్యాచ్‌లో వేల్స్‌తో టీమిండియా తలపడింది. భారత్ నుంచి షంషేర్ సింగ్ 21వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌లో అద్భుతమైన గోల్ చేశాడు. పెనాల్టీ కార్నర్‌లో షంషేర్ సింగ్ కొట్టిన షాట్‌ను వేల్స్ గోల్ కీపర్ ఆపలేకపోయాడు. హాఫ్ టైమ్ ముగిసిన తర్వాత మ్యాచ్ 32వ నిమిషంలో భారత్‌కు రెండో గోల్ వచ్చింది. ఆకాశ్‌దీప్ సింగ్ జట్టుకు రెండో గోల్ చేశాడు. ఇక్కడితో ఆగని ఆకాశ్‌దీప్.. మ్యాచ్ 45వ నిమిషంలో మరో గోల్ చేసి జట్టుకు భారీ ఆధిక్యాన్ని అందించాడు. యాచ్ 59వ నిమిషంలో హర్మన్‌ప్రీత్ సింగ్ జట్టు విజయాన్ని ఖాయం చేశాడు. అతను పెనాల్టీ ద్వారా నాల్గో గోల్ చేశాడు. వేల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గెలిచినా.. టీమిండియా నేరుగా ప్రపంచ కప్‌లో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకోలేదు. నేరుగా క్వార్టర్ ఫైనల్ చేరాలంటే భారత 8-0తో వేల్స్‌ను ఓడించాల్సింది. 4-2 గోల్స్ తేడా గెలవడంతో పుల్ డీలో అగ్రస్థానం ఇంగ్లండ్ సొంతం చేసుకుంది. దీంతో టీమిండియా రెండోస్థానికి పరిమితమైంది. గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌లో చోటు సంపాదించుకుంది. భారత్ క్వార్టర్ ఫైనల్ చేరాలంటే.. మూడోస్థానంలో ఉన్న జట్టుతో క్రాస్ ఓవర్ ఆడాల్సి ఉంటుంది.



# తెలంగాణ

పేద బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు రేఖలు నింపింది తెలుగుదేశం పార్టీయే. టీడిపి అధికారంలో వున్నా. లేకున్నా ఎప్పుడూ సామాజిక న్యాయం కోసమే పాటుపడింది.
- రావుల చంద్రశేఖరరెడ్డి. మాజీ ఎంపీ






# టివి 5 కార్యాలయాన్ని సందర్శించిన లోకేష్

హైదరాబాద్‌లోని టీవీ 5 ప్రధాన కార్యాలయాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం సందర్శించారు. ఈనెల 27 వ తేదీ నుంచి యువగళం పేరుతో చేపట్టనున్న పాదయాత్ర గురించి లోకేష్ ఎడిటోరియల్ బృందానికి వివరించారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విజన్ ను ముందుకు తీసుకెళ్లేందుకు యువగళం మంచి వేదిక కాగలదని లోకేష్ చెప్పారు. ఈ సందర్భంగా ఎపిలో తాజా రాజకీయ పరిణామాలు, జాతీయ రాజకీయాలపై లోకేష్ చర్చించారు. తొలుత సంస్థ చైర్మన్ బి ఆర్ నాయుడు, వాయిస్ చైర్మన్ సురేంద్ర నాథ్, ఎండి రవీంద్రనాథ్ లు స్వాగతం పలికారు. అనంతరం కొత్త ఓబీ వ్యాన్‌కు లోకేష్ పూజలు చేసి ప్రారంభించారు. సంస్థ డైరెక్టర్ బల్వంతరెడ్డి సిబ్బందిని లోకేష్‌కు పరిచయం చేశారు. సంస్థ కార్యాలయంలో లోకేష్ రెండు గంటలపాటు ఉన్నారు.





## 23న తెలుగుదేశం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం: కాసాని

ఈ నెల 23వ తేదీన సోమవారం తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 23వ తేది ఉదయం 11 గంటలకు హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయం ఎన్.టి.ఆర్ భవన్‌లో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర అనుబంధ సంఘాల పూర్తి కార్యవర్గం, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, కో-ఆర్డినేటర్లు, త్రిమెన్, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఈ సమావేశానికి ఆహ్వానించినట్లు జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కాసాని జ్ఞానేశ్వర్ కోరారు. త్వరలో తెలంగాణ వ్యాప్తంగా చేపట్టనున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమని విజయవంతం చేసే విధంగా కార్యచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని కాసాని సుచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, తదితర అంశాలు రాష్ట్ర పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ప్రధాన ఎజెండాగా ఉంటుందని టిడిపి తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ యంత్రాంగాని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేస్తున్నట్లు కాసాని జ్ఞానేశ్వర్ వివరించారు.

### సంక్షిప్తం

**ఆవిష్కరణ**

టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష జన్మదిన సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో 23వ తేది ఉదయం 11.30 గంటలకు పోస్టర్, యువగళం టీ షర్ట్ ఆవిష్కరించనున్నారు.

**సవాల్**

9 మంది ఐఎఎస్ ఇద్దరు ఐపీఎస్ అధికారులను ఎపికి పంపటాని క్యాట్ నిలిపివేసింది. క్యాట్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ కేంద్రం హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్ట్ ఇప్పటికే సోమేష్‌కుమార్ ను ఏపికి పంపింది.

**బాధాకరం**

వర్సిటీ ఉద్యోగులు కోర్టుకు వెళ్లాల్సి రావటం బాధాకరమని ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు అన్నారు. రాష్ట్ర వర్సిటీల ఉద్యోగులకు పదవీ విరమణ ప్రయోజనాలు అందించాలని ఆయన కోరారు.

### ఆవిష్కరణ

వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ చాడా సురేఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలండర్‌ను టిటిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ శుక్రవారం ఎన్టీఆర్ భవన్‌లో ఆవిష్కరించారు. కార్యాక్రమంలో అజ్మీరా, రాజునాయక్, బత్తిని రమేష్‌గౌడ్, పి రమేష్, ఎస్ మల్లోజీ, ఎన్ యాదగిరి, ఎమ్ సందీప్, డి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



LISTEN

సికింద్రాబాద్లోని మినిస్టర్ రోడ్లో డెక్కన్ మోడల్‌లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని సందర్శించి, స్థానిక బాధితులను పరామర్శించిన టీడిపి ఉపాధ్యక్షురాలు శ్రీమతి కాట్రగడ్డ ప్రసూన

అభివృద్ధి

## వికారాబాద్‌లో జాడలేని అభివృద్ధి: చంద్రయ్య



వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ అభివృద్ధి జరిగిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రయ్య చెవెళ్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొమ్మిడి వెంకటరెడ్డిలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం పరిగిలో విలేకరుల వారు మాట్లాడుతూ అనంతగిరి టూరిజంకు రూ.100 కోట్లు ఇస్తామని నేటికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ధరణిలో వచ్చిన అర్జీలని పరిష్కరించాలని కోరారు.

ఆవిష్కరణ

## ఎన్టీఆర్ విగ్రహాష్కరణ ఏర్పాట్లు

మెదక్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు ఇల్లందుల రమేష్ రాష్ట్ర పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని ముదిరాజ్ కలిసి దుబ్బాక నియోజకవర్గంలో ఎన్టీఆర్ నూతన విగ్రహావిష్కరణ ఏర్పాటు కార్యక్రమం సంబంధించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెంబర్తి భాస్కర్, ఆకుల రాములు, రాగుల శంకర్ గౌడ్, జెడిపల్లి లింగం, ఎండి జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.